# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12శనివారం 19 అక్టోబర్ 2024

Digital Edition


## ఎన్డీయేకు ఊహించని దెబ్బ



**ప్రజా గొంతుక డెస్క్**

జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఊహించని దెబ్బ తగిలింది. ఎన్డీయే భాగస్వామిగా ఉన్న ఆల్ జార?ండ్ స్టూడెంట్స్ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు ఉమాకాంత్ రజక్, బీజేపీ నేత, జమువా నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎన్నికైన ఎమ్మెల్యే కేదార్ హజ్రాలు జారా?ండ్ ముక్తి మోర్చా లో శుక్రవారంనాడుజేఎంఎం లో చేరారు. ఈ ఇరువురు నేతలు జేఎంఎం టిక్కెట్పై జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారనీ, జమువా సీటు నుంచి కేదర్ హజ్రా బరిలో ఉంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం.కాంగ్రెస్ నేత మంజు దేవి ఇటీవల ఆపార్టీని వదలి బీజేపీలో చేరారు. ఆమెకు ఈసారి జమువా నియోజకవర్గం నుంచి బీజేపీ టిక్కెట్ ఇస్తుందనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో కేదార్ హజ్రా జేఎంఎం పార్టీలోకి చేరాలనే నిర్ణయం తీసుకున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ముంజూ దేవిపై కేదార్ హజ్రా 18,000 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.అసెంబ్లీ ఎన్నికల్లో 81 సీట్లకూ తమ పార్టీ పోటీ చేస్తుందని జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ గత వారంలో ప్రకటించారు. పార్టీ పూర్తి ఎన్నికల సన్నద్ధతతో ఉందని, జేఎంఎం కూటమి తిరిగి అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమిని అన్నారు. విపక్ష బీజేపీ తరహాలో జేఎంఎం కూటమి ప్రకటనలకు మాత్రమే పరిమితం కాదని, అనేక సంక్షేమ పథకాలను అధికార కూటమి అమలు చేస్తోందని చెప్పారు.

## రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధమా..

ప్రజా గొంతుక డెస్క్ రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధం. రేపు రమ్మంటావా.. ఎల్లుండి రమ్మంటావా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావ్. పోదాం పదా. డేట్, టైం మీరే చెప్పండి, కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఇద్దరమే పోదాం. లేదంటే రేపు ఉదయం 9 గంటలకు నేను సిద్ధమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధం. రేపు రమ్మంటావా.. ఎల్లుండి రమ్మంటావా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావ్. పోదాం పదా. డేట్, టైం మీరే చెప్పండి, కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఇద్దరమే పోదాం. లేదంటే రేపు ఉదయం 9 గంటలకు నేను సిద్ధం. ముందు మూసీ నిర్వాసితుల వద్దకు, ఆ తర్వాత ఆర్అండ్ఆర్ కాలని, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ కట్ట మీదకు పోదాం అక్కడే



కూర్చొని మాట్లాడుదాం" అంటూ మాజీ మంత్రి సవాల్ విసిరారు.సీఎం రేవంత్ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్న సాగర్ ప్రజలకు ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ అది చెప్పుకొచ్చారు. పేదల ఇళ్ళను కూల్చటాన్ని మాత్రమే ?? బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి సీఎం మాటలతో అబద్ధం కూడా ఆశ్చర్యపోయిందన్నారు. ప్రజల దృష్టిని మరల్చడం కోసమే సీఎం రేవంత్ మూసీ అంశాన్ని తీసుకొచ్చారన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చటంలో కాంగ్రెస్ చతికిలపడిందని విమర్శించారు. నదీ జలాల శుద్ధితో మూసీ నది పునర్జీవ ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. మొదట మూసీ నదిలో వ్యర్థాలు వచ్చి చేరకుండా అడ్డుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చారని మండిపడ్డారు. మూసీలో గోదావరి నీళ్ళను కలపటానికి డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. గుజరాత్లో కాంగ్రెస్కు ఒక్క సీటు కూడా రాలేదన్నారు.


## అదానీ గ్రూప్ భారీ విరాళం

ప్రజా గొంతుక డెస్క్ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఫౌండేషన్ రూ.100 కోట్ల విరాళం - సీఎం రేవంత్‌రెడ్డికి విరాళం చెక్కును అందజేసిన గౌతమ్ అదానీ.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగాఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్లో సీఎం రేవంత్రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కు అందజేశారు. సీఎస్ శాంతి కుమారి, దానకిశ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఇంటి వద్దకే నేత్ర సంరక్షణ సేవలు

ప్రజా గొంతుక డెస్క్ ఆసుపత్రులకు రాలేని వికలాంగులు, వృద్ధులు, చిన్నారులకు ప్రాధాన్యమిస్తూ... ప్రతి ఒక్కరికి ఎల్వీప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపీఈఐ) ఇంటి వద్దకే నేత్ర సంరక్షణ సేవలను అందుబాటులోకి తెచ్చింది. స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకు భాగస్వామ్యంతో ఈ సేవలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాలోని ఎల్వీపీఈఐ విజన్ సెంటర్ల పరిధిలో ప్రవేశపెట్టింది. గురువారం హైదరాబాద్లోని ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో ఎల్వీపీఈఐ వైస్ ఛైర్ డాక్టర్ పి. రాజీవ్, ఇతర ప్రతినిధులతో కలిసి ఈ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతానికి మూడు రాష్ట్రాల్లో ఉన్న విజన్ సెంటర్లకు 10-25 కిలోమీటర్ల దూరం పరిధిలో ఇంటి వద్దకే వెళ్లి సేవలు అందిస్తామని పేర్కొన్నారు. 'దివ్యాంగులు, మంచం మీద నుంచి కదల్లేని వారు, వృద్ధులు, చిన్న పిల్లలకు తొలి ప్రాధాన్యం ఉంటుంది. సోమవారం నుంచి శనివారం వరకు




ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఆయా విజన్ సెంటర్లకు ఫోన్ చేయడమో లేదా ఎల్వీపీఈఐ వెబ్సైట్లో సంప్రదించడం ద్వారా సేవలు పొందొచ్చు. పేదలు, వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి ఉచితంగానే సేవలు అందిస్తాం.సంప్రదించడం ద్వారా సేవలు పొందొచ్చు. పేదలు, వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి ఉచితంగానే సేవలు అందిస్తాం.పరీక్షల అనంతరం అర్హులైన రోగులు ఉచితంగా శుక్లాల శస్త్ర చికిత్సలు చేస్తాం' అని వివరించారు.

## పెట్టుబడులు రాకుండా జగన్ కుట్ర

ప్రజాగొంతుకడెస్క్జగన్‌కుట్రలన్నీసమర్థంగాతిప్పికొడుతున్నామని హోంమంత్రి



అనిత తెలిపారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు. రోజుకో అబద్ధం చెప్పి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర అని విమర్శించారు. ఆ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేఎమ్మెల్సీలుపాల్గొన్నారు

## ఉచితం ప్రయాణం ఇంకెప్పుడు..

### తెలంగాణ లో వారంలో ఉచిత బస్సు ప్రయాణంఅమలు

### మరి ఆంధ్రలో ఎప్పుడు ఉచిత ప్రయాణం అమలు

ప్రజా గొంతుక డెస్క్ విజయవాడ బస్టాండ్ నుంచి తెనాలికి వెళ్ళే పల్లెవెలుగు బస్సులో షర్మిల ప్రయాణించారు. ఈ సందర్భంగా బస్సులో టిక్కెట్ కొని.. ఉచితం ఎప్పుడిస్తారు అంటూ సర్కార్కు సూటి ప్రశ్న వేశారు. ఉచిత ప్రయాణం అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు పీసీసీ చీఫ్ పోస్ట్ కార్డు రాశారు.ఉచిత బస్సు ప్రయాణంపై కూటమి ప్రభుత్వాన్ని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం విజయవాడ బస్టాండ్ నుంచి తెనాలికి వెళ్ళే పల్లెవెలుగు బస్సులో షర్మిల ప్రయాణించారు.



ఈ సందర్భంగా బస్సులో టిక్కెట్ కొని.. ఉచితం ఎప్పుడిస్తారు అంటూ సర్కార్కు సూటి ప్రశ్న వేశారు. ఉచిత ప్రయాణం అమలు చేయాలని పీసీసీ చీఫ్ పోస్ట్ కార్డు రాశారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... చంద్రబాబు అధికారంలో వచ్చి నాలుగు నెలలు అయిందని.. అయినా ఉచిత బస్సు ప్రయాణంపై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత ప్రయాణం ఎప్పుడు అని అడుగుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వారంలో అమలు చేశారని... ఏపీలో పథకం అమలు చేయడానికి ఇబ్బందులు ఏమిటని ప్రశ్నించారు. ఆర్టీసీకి డబ్బులు ఇవ్వాల్సి వస్తుందనా అని అన్నారు. రాష్ట్రంలో ప్రతిరోజూ 20 లక్షల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నారని.. రోజు మహిళల ద్వారా రూ.7 కోట్ల ఆదాయం... నెలకు రూ.300 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. ఉచిత ప్రయాణం కల్పిస్తే... ఈ రూ.300 కోట్లు ఆర్టీసీకి ఇవ్వాల్సి వస్తుందని భయమా అని నిలదీశారు.

## నాకు సెక్యూరిటీ దేవుడే...



**ప్రజా గొంతుక డెస్క్**

ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కే.ఏ.పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనని చంపుతామంటూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో పది మంది ఎమ్మెల్యేలపై కేసు వేశానని.. నేను వేసిన కేసులను విత్ డ్రా చేసుకోవాలని బెదిరిస్తున్నారని తెలిపారు. నన్ను చంపుతామని గతంలో బెదిరించిన వాళ్లే పోయారని తెలిపారు. నేను మంచి చేయడానికి వచ్చానని.. నామీద కుట్రలు చేస్తున్నారు.. నాకు ఉన్న సెక్యూరిటీని కూడా తొలగించుకున్నా అన్నారు. నాకు సెక్యూరిటీ దేవుడే అని తెలిపారు. కలలో కూడా మీరు బాగుపడరని కీలక వ్యాఖ్యలు చేశారు. నన్ను చంపాలని చూస్తున్నటువంటి వాళ్ళు కచ్చితంగా చస్తారని తెలిపారు. తెలంగాణా గ్రూప్ వన్ విద్యార్థులు సుప్రీం కోర్టు ను ఆశ్రయించారని.. వాళ్లకు నెల, రెండు నెలలు సమయం ఇస్తే తప్పేంటి? అని ప్రశ్నించారు. హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిందని.. హర్యానా లో 7 హామీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ ను నమ్మలేదన్నారు. తెలంగాణ, కర్ణాటకలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేయట్లేదన్నారు. అందుకే కాంగ్రెస్ హామీలను హర్యానాలో జనం నమ్మలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను రేవంత్ రెడ్డి తో ఉంటే రాష్ట్ర అభివృద్ధికి మంచి జరుగుతుందన్నారు.

# నిడమనూరు మార్కెట్ కమిటీచైర్మన్

## కి శుభాకాంక్షలు తెలియజేసిన టీం - వల్లభ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ 18 నాగార్జునసాగర్ నియోజకవర్గం: నిడమనూరు

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసినటువంటి అంకతి సత్యం కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పదవులు మరెన్నో అధిగమించాలని కోరుకుంటూ టీమ్ వల్లభ్ యువజన కాంగ్రెస్ నాగార్జున సాగర్ నియోజక వర్గం బొల్లెంపల్లి కోటేష్

# రోడ్డు ప్రమాద కుటుంబాలకు బిజెపి నాయకుల పరామర్శ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 18:

మెదక్ జిల్లాలో గత రెండు రోజుల క్రితం శివంపేట మండలం,ఉసిరిక పల్లి వద్ద దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగి అక్కడికి అక్కడ మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ మాధవనేని రఘునందన్ రావు మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. రఘునందన్ రావు ఢిల్లీలో ఉండడంతో ఈ విషయంపై బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.వారి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అధైర్యపడవద్దని మేము అండగా ఉంటామని తన వంతు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. అదేవిధంగా మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తోని ఫోన్ కాల్ తో బాధిత కుటుంబ సభ్యులకు మాట్లాడించడం జరిగింది. మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఢిల్లీ నుండి రాగానే వారి కుటుంబాలకు పరామర్శిస్తానని అధైర్య పడవద్దని అన్ని విధాలుగా మీ అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రావు , ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్షపతి , మండల ఉపాధ్యక్షుడు వినోద్ , బీజేవైఎం మండల అధ్యక్షుడు భాస్కర్ , బిజెపి నాయకుడు లోకేష్, హరీనాయక్ , రమేష్ నాయక్ , గోపియా నాయక్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించిన గాలి కొండలు గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



నల్లగొండలోని యాదమ్మ హాస్పిటల్ లో అనారోగ్య కారణాలవల్ల చికిత్స పొందుతున్న గుర్రంపోడు గ్రామానికి చెందిన మల్లోజు రవీంద్ర చారిని మండల కాంగ్రెస్ నాయకుడు గాలి కొండల్ గౌడ్ పరామర్శించారు అనంతరం వారి కుటుంబానికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపి వారి కి ఆర్థిక సహాయం అందించారు

# వేచి చూడాలి మరి అదృష్టం ఎవరిని వరిస్తుందో.?




శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 18:

ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యేలు స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నారు. ఇప్పటికే గ్రామ సర్పంచులు, ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పిటిసిల పదవి కాలం ముగిసింది. త్వరలో మున్సిపాలిటీల పదవీకాలం కూడా ముగియనున్నాయి. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఇన్చార్జిలతో నేనంటే నేను ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ పదవికి పోటీ చేస్తానంటూ చెప్పుకుంటున్నారు.వేచి చూడాలి మరి అదృష్టం ఎవరిని వరిస్తుందో,

# సారపాకలో కార్డెన్ సెర్చ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక కార్డెన్ సెర్చ్ లో పాల్గొన్న డి.ఎస్.పి సతీష్ కుమార్, సీఐ వినోద్ కుమార్,పలువురు ఎస్ఐలు మత్తు పదార్థాలకు బానిస కావొద్దు,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు, అనుమానిత వ్యక్తులు కనబడితే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్ వద్ద సమాచారం ఇవ్వండి. సమాచారం ఇచ్చిన వారు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. డి.ఎస్.పి సతీష్ కుమార్ సరైన డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దు. సెకండ్ హ్యాండ్ వెహికల్స్ కొనుగోలు చేసేవారు జాగ్రత్తలు పాటించాలి. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియజేయాలి.

# చెత్త కుప్ప లో దొరికిన పసికందు ను దత్తత తీసుకున్న పోలీస్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఆడపిల్ల పుడితే ఇంట్లో మహాలక్ష్మి పుట్టిందని సంబరపడతారు. ఆదిపరాశక్తిగా పూజిస్తారు. కానీ భూమ్మీద అడుగుపెట్టిన ఆ పసికందుకు చెత్తకుప్పే దిక్కైంది. తల్లి దగ్గర హాయిగా నిద్రించాల్సిన ఆ బిడ్డ.. వ్యర్థాల మధ్య గుక్కపట్టి ఏడుస్తోంది. చిన్నారి ఏడుపులను విన్న స్థానికుల సమాచారంతో పోలీసు సిబ్బంది.ఘటనా స్థలానికి చేరుకొని చిన్నారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ హృదయ విదారక ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో చోటుచేసుకుంది.కాగా ఈ ఘటనలో వెలుగు చూసిన మరో మానవీయ కోణం చూపరుల మనసులను కరిగించింది.పోలీసుల సంరక్షణలో ఉన్న చిన్నారి కుటుంబీకుల ఆచూకీ కోసం. దీంతో చిన్నారి పరిస్థితిని చూసి.చలించిన సబ్-ఇన్‌స్పెక్టర్ పుష్పేంద్ర సింగ్ దంపతులు దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చారు. సింగ్ మాట్లాడుతూ 2018లో తమకు వివాహం అయినా ఇప్పటికీ పిల్లలు లేరని.విజయ దశమి నాడు స్వయంగా దుర్గమ్మే ఈ చిన్నారి రూపంలో తమ ఇంటికి వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.

# ఉసిరిక పల్లి రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి నాయకులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 18:

మెదక్ జిల్లాలో గత రెండు రోజుల క్రితం శివంపేట మండలం,ఉసిరిక పల్లి వద్ద దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగి అక్కడికి అక్కడ మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ మాధవనేని రఘునందన్ రావు మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. రఘునందన్ రావు ఢిల్లీలో ఉండడంతో ఈ విషయంపై బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.వారి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అధైర్యపడవద్దని మేము అండగా ఉంటామని తన వంతు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. అదేవిధంగా మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తోని ఫోన్ కాల్ తో బాధిత కుటుంబ సభ్యులకు మాట్లాడించడం జరిగింది. మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఢిల్లీ నుండి రాగానే వారి కుటుంబాలకు పరామర్శిస్తానని అధైర్య పడవద్దని అన్ని విధాలుగా మీ అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రావు , ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్షపతి , మండల ఉపాధ్యక్షుడు వినోద్ , బీజేవైఎం మండల అధ్యక్షుడు భాస్కర్ , బిజెపి నాయకుడు లోకేష్, హరీనాయక్ , రమేష్ నాయక్ , గోపియా నాయక్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం లోని చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వ్యవసాయ రైతు మార్కెట్ సందర్శించడం జరిగింది. రైతులు వడ్లు కొనుగోలు చెయ్యకపోవడం రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వడ్లు తడిసిమొలకెత్తి తున్నాయి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.20,25 రోజుల నుంచి రైతులు కల్లాలలో వడ్లు పోసుకొని ఉన్నా వీటికి కూడా ఐకెపి కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించలేదు. ఐకెపి కేంద్రాలు ప్రారంభించకపోవడం వల్ల రైతులు రైస్ మిల్లులకు అడ్డికి పావుసేరు అమ్ముకోవడం రైతులు నష్టపోవడం జరుగుతుంది. వెంటనే ఐకెపి కేంద్రాలను ప్రారంభించి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్ని వడ్లకు కింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని పార్టీ మండల కమిటీ సభ్యులు చింతల సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి పార్టీ మండల కమిటీ సభ్యులు చింతల సుదర్శన్ మాట్లాడారు పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి నరసింహారెడ్డి చీమ కండ్ల బుచ్చయ్య తిగుల్ల మల్లయ్య ఎస్ కే ఇబ్రహీం ఘర్ష బుచ్చయ్య ఘర్ష లింగస్వామి నత్తి నరేష్ బక్క యాదయ్య చెమకండ్ల రామచంద్రం చాపల యాదయ్య చాపల స్వామి బోయిని పర్వతాలు చెక్క ముత్యాలు నత్తి బుచ్చయ్య రాజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా



మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చాపల గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండి చిన్న భీమయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తెలుసుకొని హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అడ్మిషన్ ఇప్పించి వైద్యం చేయించడం జరిగింది.చివరగా తన ఆరోగ్యం విషమించడంతో బుధవారం రోజు మరణించడం జరిగింది.ఈ విషయాన్ని గ్రామ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకొని శుక్రవారం రోజు స్వయంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.చాపల గూడెం గ్రామ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటానని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేనుంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కేబి రాజు,గుండుమల్ల నర్సింలు,చాపలగూడెం గ్రామం మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య, గ్రామ బిఆర్ఎస్ పార్టి కార్యకర్తలు కానేముని నర్సింలు,పెర్కంపల్లి మొగులయ్య,గుంటి బిచ్చయ్య, పగిడాల బసప్ప,కుమ్మరి బుగ్గయ్య, కుమ్మరి రాములు,గాదె నర్సయ్య, చిన్న నరసింహులు,గండి నర్సింలు, గండి రాములు,ఉన్నారు.

# ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ అక్టోబర్ 18:

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో శుక్రవారం రోజున ప్రభుత్వ భూములను కలెక్టర్ జగిత్యాల ఆర్డీఓతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, రాయికల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి, జగిత్యాల చే జారీ చేయనైనది.

# కాలుష్యం నుండి కాపాడాలని మాజీ ఎమ్మెల్యే కు విజ్ఞప్తి

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ లోని హెచ్.యం.టి. మైదానం ఆనుకోని ఉన్న శ్రీరామ్ నగర్,సుభాష్ చంద్రబోస్ నగర్ లో పర్యటించిన శ్రీశైలం గౌడ్.తక్షణమే బస్తీవాసుల సమస్య పరిష్కరించాలని అధికారులను కోరిన శ్రీశైలం గౌడ్.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ 'ఏ'శ్రీరామ్ నగర్ లో స్థానికంగా దుర్వాసనతో గాలి కాలుష్యం కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ దృష్టికి నవయుగ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కలిసిన స్థానికులు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన శ్రీశైలం గౌడ్ శ్రీరాంనగర్ కాలని, పోచమ్మగుడి ప్రాంతంలోని హెచ్.యం.టి.మైదానంలో పర్యటించారు. అధికారులతో మాట్లాడి కెమికల్ కంపెనీల నుండి వచ్చే వేస్టేజ్ ను కాలబెడుతున్నారని, దీని కారణంగా దట్టమైన పొగలు వెలువడి గాలిలో కలిసి వ్యాపించడం వలన గాలి కలుషితం అవుతుందన్నారు. ఈ గాలిని పీల్చడం వలన విపరీతమైన జలుబు, దగ్గుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫ్యాక్టరీల నుండి తెచ్చే వ్యర్థాలను తగలబెటుతున్న పోచమ్మగుడి ప్రక్కనుండి ఉన్న మార్గాన్ని మూసివేయాలని అధికారులను కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన శ్రీశైలం గౌడ్ .. త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవ యుగ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మెన్ జహంగీర్ హుసైన్ , ప్రెసిడెంట్ బల్ రామ్ , రాజు , సలీం లతో పాటు కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, పద్మ,మధు, అశోక్, నందు ,నరేష్ గౌడ్, నరసింహ గౌడ్, యాదమ్మ ,సావిత్రి, జమీర్ ,శ్రీనివాస్ గుప్తా రఘు రెడ్డి ,లక్ష్మి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం

**మెప్మా పిడి స్వరూప రాణి**
**మహిళలు ఆర్థికంగా ఎదుగాలి..**
**ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**





జమ్మికుంట ప్రస్తుత పోటీ సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ, ముందుకు నడవాలని మెప్మా పిడి స్వరూప రాణి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటిలు అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిదిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ను మెప్మా పిడి స్వరూప రాణి, డిఎంసి శ్రీవాణి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మెప్మా పిడి స్వరూప రాణి, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కోటి మహిళలు కోటీశ్వరులు అనే కార్యక్రమం ఏర్పాటు చేసిందని, అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కింద శ్రీ లక్ష్మి సమాఖ్యలోని సంఘ సభ్యులు గ్రూప్ గా ఏర్పాటు అయి కాంటీన్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు వారికీ అందించారు. కాంటీన్ వంటి గ్రూప్ యూనిట్లు, ఇండివిద్యుఆల్ యూనిట్ లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదుగలని వారు అన్నారు. అనంతరం ఇండివిద్యుఅల్ యూనిట్లు 51, గ్రూప్ యూనిట్లు 9 లో పిడి స్వరూప రాణి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సాయిని రమ, వీరన్న, దేశిని రాధ సదానందం, ఎలగందుల స్వరూప శ్రీహరి, మెప్మా ఇంచార్జి టిఎంసి మానస, సీఎల్ ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు విజయ, అనూషలతో పాటు పలువురు పాల్గొన్నారు.

**ఏకపక్షంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలని నల్గొండ జిల్లా**

# కలెక్టర్ నారాయణరెడ్డి కలిసినరాష్ట్ర సర్పంచ్ ల ఫోరం

## అధ్యక్షులు జర్పుల లోక్య నాయక్





ప్రజా గొంతుక అక్టోబర్ 18 డివిజన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

మా యొక్క మండలంలోని 28 గ్రామపంచాయతీలు కలవు ఏ ఒక్క గ్రామ పంచాయతీలో కూడా గ్రామసభలు పెట్టలేదు స్పెషల్ ఆఫీసర్ సెక్రెటరీ కి ఎలాంటి సమాచారం లేదు గవర్నమెంట్ జీవో ప్రకారం కమిటీలోని సభ్యులను ఎంపీడీవో నామినేట్ చేయాల్సి ఉంది ఈ కమిటీ లో జీవో ప్రకారం గ్రామ అభివృద్ధి కోరే వ్యక్తులను నియమించాల్సి ఉన్న కూడా నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కూర్చొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇంద్రమ్మ కమిటీలను ఏర్పాటు చేశారు ఇట్టి విషయం చట్ట విరుద్ధం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను మాత్రమే కమిటీలో సభ్యులుగా నియమించినారు ఇట్టి విషయంలో స్థానిక ఎంపీడీవో ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఎమ్మెల్యే ఎలా చెబితే అలా చేస్తామని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు కావున ఏకపక్షంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలను రద్దుపరిచి మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ ఎక్స్.రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు జర్పుల లోక్య నాయక్ ఈ ఎక్స్. ఎంపిటిసి బాలవర్ధిరాజ్ బి.ఆర్.ఎస్ మండల నాయకులు అందుగుల సైదులు బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తరి గోవర్ధన్ మండల నాయకులు కాట్రావత్ హరిలాల్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# గంజాయి, గుండాయిజం కట్టడి

# చేస్తున్నందుకు నా ఇంటిపై దాడి చేశారు

**మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**
**ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా**



శుక్రవారం ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన ఇంటిపై దాడి చేసి వాచ్ మెన్ పై భౌతిక దాడి చేసినంత మాత్రాన ఎవరికి భయపడేది లేదని . ఈనెల 14వ తేదీన రాత్రి తన ఇంట్లో కి ముగ్గురు ముసుగులు ధరించిన దుండగులు చొరబడి వాచ్ మెన్ ను కొట్టారని తెలిపారు. నన్ను భయపెట్టడానికి దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇంటపై దాడి చేసిన నిందితుల ఆచూకీ కోసం గాలింపు జరుగుతోందన్నారు. మంచిర్యాల లో గంజాయి, గుండాయిజాన్ని నిర్మూలించడానికి ప్రయత్నం చేస్తుండడం అక్రమార్కులకు గిట్టడం లేదని అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, ఆయన తనయుడు విజిత్ రావు అండతో చెలరేగిపోయిన వారిని పోలీసులు అరెస్టు చేస్తున్నారన్నారు. బీజేపీ, బీఆరెస్ పార్టీలో హంతకులు, గుండాలను ఎలా ప్రోత్సహిస్తారని ప్రశ్నించారు. గంజాయి ఎక్కడి నుంచి వస్తోంది ఎవరు తెస్తున్నారు, అమ్మేది ఎవరో గత కారకులు ఎవరో అందరికి తెలుసునని చెప్పారు. విజిత్ రావు సహకారంతోనే గంజాయి వచ్చిందని యువకుల జీవితాలను నాశనం చేశారని ఆరోపించారు. తన పాలనలోసామాన్యులకు ఏ అన్యాయం జరగదని భరోసాయిచ్చారు. కూరగాయల మార్కెట్, గంగారెడ్డి రోడ్ డీఎఫ్ఓ కార్యాలయం, వెంకటేశ్వర టాకీస్ రోడ్ లలో రోడ్ విస్తరణ చేస్తున్నానని అందరూ సహకరిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ములో రోడ్లు, వంతెన నిర్మాణంకు 15 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. మీడియా మిత్రులు అభివృద్ధి, సంక్షేమంకు సహకరించాలని ఒకవేళ సహకరించకపోయినా అభివృద్ధి ఆగదని అన్నారు. మాత, శిశు ఆసుపత్రి నిర్మాణం విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

# హైడ్రా పేరుతో 6 గ్యారంటీల పథకాలు

# పక్కత్రోవ పట్టించే ప్రయత్నం

**రైతు రుణమాఫీ పై మంత్రుల పొంతన లేని మాటలు మహిళలకు బతుకమ్మ చీరలు ఎగ్గొట్టిన ప్రభుత్వం ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు అందించకుండా పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నాడని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మధిర బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు అన్నారు. బోనకల్ మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మాయమాటలు చెబుతూ కాలం గడుపుతున్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ ఆ రైతుల ఖాతాలలో రుణమాఫీ జమ చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు కేవలం 30 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ఈ రుణమాఫీ పై ముఖ్యమంత్రి ఒక మాట చెబితే రాష్ట్ర వ్యవసాయ మంత్రి మరో మాట చెబుతూ కాలం వెళ్ళబుచుతున్నారన్నారు. రైతులకు అసలు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరుగుతుందా లేదా అన్న విషయంపై రైతుల్లో గందరగోళ పరిస్థితిని ప్రభుత్వం సృష్టించిందన్నారు. వైరాలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15 నాటికి పూర్తి రుణమాఫీ చేస్తామని ప్రగల్బాలు పలికారన్నారు. మళ్లీ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 9 సోనియమ్మ పుట్టినరోజు నాటికి మాఫీ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేకాకుండా ప్రతి రైతుకు కెసిఆర్ ప్రభుత్వంలో ఎకరాకు పదివేల రూపాయలు రైతుబంధు ఇస్తుంటే దానిని 15000 రూపాయలకు పెంచి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతులకు పెట్టుబడిగా అందించలేదన్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో వైభవంగా జరుపుకున్న బతుకమ్మ పండుగను ఈ ప్రభుత్వం లో మహిళలు జరుపుకోలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి సీతక్క నాటి ప్రభుత్వంలో నాణ్యత లేని చీరలు మహిళలకు సరఫరా చేశారని నీతులు చెబుతూ ప్రతి మహిళకు రెండు చీరలు మా ప్రభుత్వంలో అందిస్తామని చెప్పారన్నారు. నాణ్యమైన చీరలు ఇస్తామని చెప్పిన మంత్రి దసరా పండుగ నాటికి మహిళలకు బతుకమ్మ చీరలను అందించకుండా పండగ పూట మహిళలను అవమానించిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రయోజనం లేని కార్యక్రమాలను చేపడుతూ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. నాటి కెసిఆర్ ప్రభుత్వానికి నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన తీరును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పనితీరుపై మండిపడుతున్నారని రాబోవు రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, నాయకులు వేమూరి ప్రసాద్, కొనకంచి నాగరాజు, పారా ప్రసాద్, కొమ్మినేని ఉపేందర్, ఇటికాల శ్రీనివాసరావు, మూడవత్ సైదా మంగయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ డ్ ట్రైనింగ్ సెంటర్ లో ఆధునిక

# వృత్తి విద్యా కోర్సులు - స్పాట్ అడ్మిషన్లు

**10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**
**అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**
**వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక**





ప్రభుత్వ ఐ.టి. ఐ కళాశాలలో ప్రస్తుతం బాగా డైమండ్ ఉన్న వృత్తి విద్యా కోర్సుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఐ.టి. ఐ కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) నెలకొల్పి వాటిలో ప్రస్తుతం బాగా డిమాండు ఉన్న కోర్సులను ప్రవేశపెట్టింది. ఈ ఆధునిక వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు గాను శుక్రవారం రాష్ట్ర లేబర్ అండ్ ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నైపుణ్యవంతమైన వృత్తి విద్యతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి నూతనంగా (6) కోర్సులను ప్రవేశ పెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలో 1.మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ (40 సీట్లు), 2. మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్(24 సీట్లు), 3. బేసిక్ డిజైనర్ మరియు వర్చువల్ వెరిఫైయర్ మెకానికల్ (24 సీట్లు) 4. ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ (20 సీట్లు) 5. అడ్వాన్స్ సిఎంసి మిషన్ టెక్నీషియన్ (24 సీట్లు) 6. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్(40 సీట్లు) ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ లో బాగా డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులని, కోర్సును బట్టి ఒకటి లేదా రెండు సంవత్సరాల కోర్సులు ఉన్నట్లు తెలిపారు. కోర్సు పూర్తి అయిన వెంటనే ఉపాధి, ఉద్యోగ కల్పన కు ఈ ఆధునిక కోర్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని అక్టోబర్ 30 లోగా భర్తీ చేయాలని గడువు పొడిగించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ప్రస్తుతం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవనం నిర్మాణం పూర్తి కానందున ప్రస్తుతానికి ఉన్న ఐ.టి.ఐ కళాశాలలో ఈ కొత్త కోర్సులను చదివించడం జరుగుతుందన్నారు. భవనం నిర్మాణం పూర్తి అయ్యాక అడ్వాన్స్ ట్రెయింగ్ సెంటర్ కు మార్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త కోర్సుల పై విద్యార్థులకు విస్తృత అవగాహన, ప్రచారం కల్పించి వచ్చిన విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ.టి. ఐ కళాశాల ప్రిన్సిపల్ కె. రమేష్ బాబు, ట్రైనింగ్ ఆఫీసర్ మొహమ్మద్ ఏహెతేస్మల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకున్న ప్రజలు

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/అక్టోబర్ 18:-



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని, ప్రజలకు ఆరోగ్యం పట్ల, సీజనల్ వ్యాధుల పట్ల, అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సభ్యులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సెక్రెటరీ చారకొండ బాబు వనపర్తి జిల్లా వైద్య అధికారులను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన డి ఎం హెచ్ ఓ గారు అమ్మాయి పల్లి గ్రామంలోన మెడికల్ క్యాంపును వీపనగండ్ల ప్రాథమిక హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేయుటకు డి ఎం హెచ్ ఓ గారు అనుమతి ఇవ్వడం తో అమ్మాయిపల్లి గ్రామంలో రచ్చ కట్ట దగ్గర హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్. విజయ చంద్రమోహన్ %ఐవీఓూ% వనపర్తి గారు పాల్గొన్నారు. అనంతరం డిఎంహెచ్ఓ గారు మాట్లాడుతూ దీర్ఘా కాలిక వ్యాధులు %దీూ%, డయాబెటిక్ (సుగర్ ) క్యాన్సర్, వీటి పట్ల సకాలంలో మందులు వాడుతూ లైఫ్ స్టైల్ మోడిఫికేషన్ లో భాగంగా యోగా వ్యాయామం వాకింగ్ దినచర్యలో పెట్టుకోవాలని, మరియు మంచి ఆహారం తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మరియు కలుషిత నీటి ద్వారా వాంతులు విరోచనాలు, టైఫాయిడ్, పసిరికలు, మొదలగు వ్యాధుల పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. అనంతరం చారకొండ బాబు ఏర్పాటు చేసిన రాగి జావ ను, అంగన్వాడి స్కూల్ పిల్లలకు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, మరియు మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలకు, డాక్టర్స్ కు రాగి జావా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల స్పెషల్ ఆఫీసర్ మరియు డి ఎల్ పి ఓ రఘునాథ్ రెడ్డి, ఎంపీడీవో రమణారావు, ఎం పి ఓ రామస్వామి, పంచాయతీ సెక్రటరీ రాఘవేంద్ర, కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్ సంస్థ సభ్యులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి చారకొండ బాబు మరియు సోషల్ వర్కర్ కోళ్ల ఆంజనేయులు, కిరణ్ కుమార్ గౌడ్, పార్వతయ్య గౌడ్, చిన్నయ్య గౌడ్, మరియు డాక్టర్ రాజశేఖర్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ కరుణశ్రీ ఆయుష్, కేశవులు %ఎజు%, వెంకటేష్ %బా%, జహంగీర్ %నూ%, సుజాత, రమేశ్వరి %బాచీవీం%, అశా వర్కర్, మరియు మల్టీపర్పస్ వర్కర్స్, గ్రామ ప్రజలు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని ఎంతో విజయవంతం చేశారు.

# రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

పెండింగ్లో ఉన్న ఫీజు చెల్లించాలి ఏబీవీపీ
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్




ఏబీవీపీ హుజురాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నగర హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయాలని అన్నారు. సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. ఒకవైపు రియంబర్స్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులే. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు. ఉన్న విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుంది. సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న, అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర హాస్టల్స్ కన్వీనర్ పెరుగు అభిలాష్ నగర సంయుక్త కార్యదర్శి బొంతల సిద్దు పుట్టపాక అజయ్ మంతెన జస్వంత్,తదితరులు పాల్గొన్నారు.

# భరోసా ద్వార మహిళల భద్రతకు

## "భరోసా" కల్పిస్తున్న జిల్లా ఎస్పీ .......

వనపర్తి జిల్లా ప్రజా :గొంతుక



వనపర్తి జిల్లాలో మరియు అత్యాచార బాధితులకు వైద్య, న్యాయ, సైకాలజికల్ సపోర్ట్ వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలో నడుపుతున్న భరోసా కేంద్రము బాధితులు ఆర్థికంగా కూడా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు.ఫోక్సో మరియు అత్యాచార కేసుల్లో ఉన్న ఎంతోమంది బాధితులకు అన్ని రకాలుగా భరోసా కేంద్రం అండగా నిలుస్తుంది అని అలాగే భరోసా సిబ్బంది బాధితుల యొక్క నివాస ప్రాంతాలను సందర్శించి వారి సాంఘిక ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను భరోసా బాధిత సహాయ నిధి కింద 5 నుంచి పదివేల రూపాయల వరకు తక్షణ పరిహారం ఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగా ఒక గ్రామానికి చెందిన బాధితురాలికి వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని బాధితుల తక్షణ సహాయం నిధి కింద పీజీ కాలేజీ హాస్టల్ ఫీజు కట్టడానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఇవ్వడం జరిగింది. ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వతగా తమ కాళ్లపై తాము ఆర్థికంగా ఆర్థికంగా నిలబడగలిగి మహిళ సాధికారతలో భాగం కావాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# మిర్యాలగూడలో నకిలీ పురుగుమందుల విక్రయం..!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నల్లగొండ జిల్లా అక్టోబర్: 18






నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో నకిలీ క్రిమిసంహారక మందులు విక్రయిస్తున్నారనే విషయం తేటతెల్లమైంది. పేరుగాంచిన కంపెనీల పేరుతోనే నకిలీ మందులు మార్కెట్లో విక్రయిస్తున్నారు.మిర్యాలగూడ: నకిలీ పురుగుమందుల విక్రయం..!నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో నకిలీ క్రిమిసంహారక మందులు విక్రయిస్తున్నారనే విషయం తేటతెల్లమైంది. పేరుగాంచిన కంపెనీల పేరుతోనే నకిలీ మందులు మార్కెట్లో విక్రయిస్తున్నారు. వ్యవసాయ అధికారుల తనిఖీలలో గురువారం బట్టబయలైంది. దుకాణాలలో లభించే పురుగుమందులు కొనుగోలు చేస్తున్న రైతులు నిండా మునుగుతున్నారు.వివరాల ప్రకారం.. మిర్యాలగూడ పట్టణంలోని ఏచూరి శ్రీనివాస్ ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ దుకాణంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, సిజెంటా కంపెనీ ప్రతినిధులు తనిఖీలు నిర్వహించారు. కాగా సిజెంట కంపెనీకి చెందిన క్రిమిసంహారక మందులు నకిలీవి ఉన్నట్లుగా వ్యవసాయ అధికారుల ముందు కంపెనీ ప్రతినిధులు తేల్చారు.పురుగు మందులు లభించును.సుమారుగా 52,900 విలువైన సిజెంట కంపెనీ నకిలీ పురుగు మందులను సీజ్ చేశారు. ఈ విషయంపై ఫర్టిలైజర్ డీలర్ ను అధికారులు ప్రశ్నించగా తాను రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తి ద్వారా రమేష్ బాబు అనే డీలర్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు.మధ్యవర్తిని పిలిపించి ప్రశ్నించగా అతను దామరచర్ల మండలం వీర్లపాలెం కు చెందిన ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నిర్వాహకుడు రాజిరెడ్డి ద్వారా కొనుగోలు చేసినట్లు తెలిపారు. అధికారులు కంపెనీ ప్రతినిధులు రాజిరెడ్డిని ప్రశ్నించగా తాము గుంటూరుకు చెందిన రమేష్ నాయక్ అనే వ్యక్తి ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.కాగా నకిలీ పురుగుమందుల విషయంపై వాడపల్లి పోలీసులకు మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ ఫిర్యాదు చేశారు. అదేవిధంగా నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ఫర్టిలైజర్ షాప్ ను సీజ్ చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు. వారి వెంట మిర్యాలగూడ ఏ డి ఏ సింగ్ ఉన్నారు. రైతులు నకిలీ పురుగుమందులు కొనుగోలు చేసి మోసపోవద్దని పేర్కొన్నారు.

# వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పక్కా ప్రణాళికతో సన్నద్ధం కావాలి

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్..
....వనపర్తి జిల్లా ప్రజా గొంతుక






రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పక్కా ప్రణాళికతో సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఒ సి సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ తో కలిసి పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లకుసంబంధించిరూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు.ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లకు, వ్యవసాయ శాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో 297 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 4 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత సీజన్ లో వరి గ్రేడ్ ఏ రకం ధాన్యానికి రూ.2320 , సాధారణ రకం ధాన్యానికి రూ.2300 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు.మరి కొద్ది రోజుల్లో రైతులు ధాన్యం తెచ్చే అవకాశం ఉండడంతో వారికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలతో సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ధాన్యం బరువు కొలిచే యంత్రాలు, గోనె సంచులు, ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు, రైతులకు తాగునీరు, తేమ కొలిచే యంత్రాలు వంటి అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ అనంతరం ఏ మిల్లుకు ట్రాన్స్ పోర్టు చేయాలనే అంశంపై అధికారులు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం ట్యాబ్ ఎంట్రీ సహా ఇతర ప్రక్రియలు వేగంగా పూర్తి కావాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సన్నాలను గుర్తించడంలో అవగాహన తప్పనిసరి సన్న రకం వరి ధాన్యానికి సంబంధించి కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న రకానికి ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇస్తుందని, రైతులకు నష్టం కలగకుండా వాటిని సరిగా గుర్తించాలని చెప్పారు. ఆ తర్వాత సన్నాల గన్నీ బాగులను ప్రత్యేకంగా లోడ్ చేయాలని చెప్పారు. ప్రతి సంచి పై నెంబర్ తప్పనిసరిగా వేయాలన్నారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్, డిసిఓ ప్రసాద రావు, డిసిఎస్ఓ కాశీ విశ్వనాథ్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా సభ్యులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు


# జవహర్ నగర్ లో జర్నలిస్ట్ పై దాడి

ప్రజాగొంతుక న్యూస్ అక్టోబర్ 18, జవహర్ నగర్, ప్రతినిధి.



మేడ్చల్ మల్కాజ్గిరి, కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ పరిధి, సంతోష్ నగర్ లోని తన ఇంటివద్ద నుండి ఉదయం తొమ్మిది గంటల సమయంలో అరుణ్ కుమార్ త్యాగి కారులో బయటకు వెళ్తుండగా నలుగురు మహిళలతో కలిసి కారునును అడ్డగించి రాళ్ళతో విచక్షణా రహితంగా దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. దాడిలో కారు అద్దాలు ధ్వంసం కాగా, త్యాగి చేతిపై ఒంటిపై బలమైన గాయాలు అయ్యాయి. బాధితుడు 100 కు కాల్ చేసి పిర్యాదు చేయగా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితున్ని రక్షించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాధితుడు జర్నలిస్ట్ అరుణ్ కుమార్ త్యాగి మీడియాతో మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో నాపై దాడి చేశారని, దీని వెనకాల హస్తముందని అన్నారు. నాపై దాడి చేసిన మహిళలు జవహర్ నగర్ లో ఎక్కడ ప్రభుత్వ భూములు కబ్జా జరిగినా, అక్రమ నిర్మాణాలు వెలసినా ఒక పథకం ప్రకారం అక్కడ తిష్ట వేసి వార్తలు రాసే జర్నలిస్టులను టార్గెట్ చేస్తూ వారిపై దాడులు చేయడం, ఎస్సీ, ఎస్టీ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేయడం అలవాటుగా మారిందని అన్నారు. దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులను, భూమాఫియాను కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

## రక్షణ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గువ్వల గూడెం లో బుక్స్ పెన్నులు మరియు పెన్సిల్ పంపిణీ




రక్షణ సేవ ఫౌండేషన్ చైర్మన్ ఎస్ డి ఎల్ రాంబాబు
ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం ప్రభుత్వ పాఠశాలలో రక్షణ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పెన్నులు మరియు పెన్సిల్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రక్షణ సేవ ఫౌండేషన్ చైర్మన్ ఎస్ డి ఎల్ రాంబాబు చేతుల మీదుగా విద్యార్థులకు బుక్స్ పెన్నులు మరియు పెన్సిల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ విద్యార్థులు పేదరికాన్ని లెక్కచేయకుండా కష్టపడి చదవాలని ఐఏఎస్ ఐపీఎస్ లు కావాలని గొప్ప ప్రయోజకులు కావాలని మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో , సద్గున్ మరియు కెటిఎమ్ నాని పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన మన్నెం రంజిత్ యాదవ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నల్లగొండ జిల్లా: అక్టోబర్ 18

హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో కంపసాటి శ్రీనివాస్ యాదవ్ శ్రీదేవి కుమార్తె (ఐశ్వర్య - రమేష్) ల రిసెప్షన్ వేడుకకు హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఈడి మన్నెం మల్లయ్య యాదవ్ , బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్న యాదవ్ , వై ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా కోటేష్ యాదవ్, యాదవ సంఘం నాయకులు ఆవుదొడ్డి గంగరాజు యాదవ్, కుంటిగొర్ల రాజశేఖర్, కంసాని సతీష్, రాయనబోయిన కోటేష్, కిలారి సైదులు, చల్లా మురళి, పండు తదితరులు పాల్గొనడం

## మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని కలిసిన గోపాల్ రెడ్డి.



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని గుర్రంపోడు మండలం పాశం వారి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి వారి నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశాడు మండలంలో బిఆర్ఎస్ పరిస్థితిని మాజీ మంత్రికి వివరించారు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు అనంతరం నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ని కూడా మర్యాదపూర్వకంగా కలిశారు

## ఇందిరమ్మ కమిటీలను అన్ని రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేయాలి...




గ్రామసభల ద్వారానే కమిటీల ఏర్పాటు జరగాలి...
సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి డిమాండ్
వలిగొండ అక్టోబర్ 18 ప్రజా గొంతుక ప్రతినిధి.

ఇందిరమ్మ కమిటీలను అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కమిటీలుగా మార్చొద్దని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అన్ని రాజకీయ పార్టీలతో కమిటీలను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం కోసం నిజమైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలనీ ఆదేశిస్తే వాటిని కాంగ్రెస్ పార్టీ కమిటీలుగా మార్చొద్దని అందరి భాగస్వామ్యం ఉండేలా అధికారులు వెంటనే గ్రామ సభలను ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలతో కమిటీలను ఏర్పాటు చేయాలని దీని ద్వారా అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు గత ప్రభుత్వం ఇదే ధోరణితో ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల పథకంగా మార్చితే ప్రజల నుండి వచ్చిన వ్యతిరేకతను ఈ ప్రభుత్వం అధికారులు మర్చిపోవద్దని గుర్తు చేశారు ఇందిరమ్మ కమిటీలను ఏకపక్షంగా నిర్వహించే ప్రభుత్వ అధికారులపై జిల్లాస్థాయిలో కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## బీజేపీ ప్రాథమిక సభ్యత్వ నమోదు..

ఓటర్లను చైతన్య పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించింది



పరిగి పట్టణ కేంద్రంలో రెండవ రోజు 3 వార్డులో వార్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో రెండవ రోజు 3 వార్డులో బిజెపి పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి వార్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం అవ్వడానికి ప్రతి ఒక్కరు బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. పరిగి నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వ నమోదు మూడో వార్డు నుంచి మొదటి స్థానంలో ఉండే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, పరిగి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షులు సౌందర్య, జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్, బీజేవైఎం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక, బూత్ అధ్యక్షులు అరుణ్, వినయ్, యువమోర్చా నాయకులు సాయికిరణ్, శివ కుమార్, మణికంఠ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సి ఎస్ ఐ చర్చి పాస్టర్ కృప దాసు ప్రమీల దంపతులను సన్మానించినమండల కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

ఎర్రుపాలెం మండలం సకిని వీడు గ్రామంలో గల సిఎస్ఐ చర్చి నందు పాస్టర్ గా రెండు సంవత్సరాలు పని చేసి బదిలీపై వెళ్తున్న పాస్టర్ కృపాదాసు వారి సతీమణి ప్రమీల దంపతులకు, సీఎస్ఐ చర్చి నందు మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఎర్రుపాలెం మండలంలో సకిన వీడు గ్రామంలో రెండు సంవత్సరాలు పని చేసి దేవునికి మరియు ప్రజలుకు వారధిగా ఉన్న పాస్టర్ ని అభినందించటం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు, ఈ పాస్టర్ ఎక్కడ ఉన్నా ఆయన కుటుంబాన్ని దేవుడు ఎల్లవేళలా చల్లగా చూడాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతిరాల శ్రీనివాసరావు చింతిరాల సుశాంత్ చింతిరాల సుస్మిత, తదితరులు పాల్గొని పాస్టర్ కి వీడ్కోలు పలికారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.....





ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

స్థానిక బోనకల్ మండల రెవిన్యూ కార్యాలయం నందు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు, చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల తహసిల్దార్ ఉన్నావ్ పున్నం చందర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ రమాదేవి మరియు పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు గుగులోతు పంతు మండల నాయకులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జాతికి గర్వకారణం





చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్గొండ జిల్లా: అక్టోబర్: 18

వందేళ్ళ చారిత్రాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 29వ వైస్ ఛాన్సలర్ గా విశ్వవిద్యాలయం లో వివిధ స్థాయిలో పదవులను సమర్ధవంతంగా నిర్వహించిన మోలుగారం కుమార్ సార్ ని నియమించడం పట్ల ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ హర్షం వ్యక్తం చేస్తూ తొలిసారి మాదిగలకు అవకాశం కల్పించడం పట్ల యావత్ మాదిగ జాతికి గర్వకారణం అని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ సభలోనే. ఇందిరమ్మ కమిటీలు. ఏర్పాటు చేయాలి.

బి ఆర్ ఎస్. నాయకులు డిమాండ్.

ప్రజాగొంతుక. కామారెడ్డి./సదశివానగర్. ప్రతినిధి. (కరుణాకర్.)18.అక్టోబర్ 24.



గ్రామ సభ లోనే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలి.... బారసా నాయకుల డిమాండ్.. కామారెడ్డి జిల్లా సదశివానగర్ మండలం బారసా నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ఎంపీడీఓ ద్వారా వినతి పత్రం అందించారు. గ్రామపంచాయతీలో గుట్టు చప్పుడు కాకుండా ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ లు గ్రామ సభ ద్వారా సభ్యులను ఎంపిక చేయాలని సదాశివ నగర్ మండల బారాస నాయకులు శుక్రవారం ఎంపీడీవో సంతోష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరామ్మ కమిటీలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వపరంగా కమిటీలు ఏర్పాటు చేయాలని జీవోలు జారీ చేసిన ప్రభుత్వం దొంగచాటుగా ఆ పార్టీ నాయకుల తో ఏర్పాటు చేసి అధికారికంగా ప్రకటించడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలంటే కమిటీలను గ్రామసభల ద్వారా ఏర్పాటు చేయడం మంచిదని వారు పేర్కొన్నారు. ఇప్పటికీ ఆయా గ్రామాల్లో ప్రజలకు తెలియకుండానే ఆ పార్టీ కార్యకర్తలు గుట్టు చప్పుడు కాకుండా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారని వాటిని ఆమోదించవద్దని ఎంపీడీవోను కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు మా కార్యకర్తలతోనే కమిటీల ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. వాటిని కూడా గ్రామసభల ద్వారానే ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీడీవోను కలిసిన వారిలో అందరి వెలిసిన సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు సదాశినగరం గ్రామ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి స్థానిక సొసైటీ చైర్మన్ కమలాకర్ రావు ఉత్తనూర్ పాలకేంద్రం అధ్యక్షుడు నరేందర్ రావు మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి అదే గ్రామ మాజీ ఉపసర్పంచ్ శివ ధర్మారావుపేట్ మాజీ రైతుబంధు అధ్యక్షుడు కుమ్మరి లింగం భూపతి రెడ్డి మంగలి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

శనివారం 19 అక్టోబర్ 2024

# గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి:

## గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి:

## తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి

**ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. (కరుణాకర్ )18.. 24**






జిల్లాలలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.నవంబర్ 17, 18 తేదీలలో నిర్వహించు గ్రూప్ 3 పరీక్షలు, డిసెంబర్ 15, 16 తేదీలలో నిర్వహించు గ్రూప్-2 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటి లోగా పూర్తి చేయాలని కమిషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓ.ఎం.ఆర్ షిట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నా పత్రాల, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజనల్ కోఆర్డినేటర్లను నియమించాలని అన్నారు. గ్రూప్ 3 పరీక్షకు 3 పేపర్లు, గ్రూప్ 2 పరీక్ష 4 పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో స్ట్రాంగ్ రూమ్ గుర్తించాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర స్ట్రాంగ్ రూమ్ ఉండాలని అన్నారు. కామారెడ్డి జిల్లాలో గ్రూప్ 3 పరీక్షకు 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 8300 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు, ఈ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. స్ట్రాంగ్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, డిఎస్పీ నాగేశ్వర్ రావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.జిల్లాలలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.నవంబర్ 17, 18 తేదీలలో నిర్వహించు గ్రూప్ 3 పరీక్షలు, డిసెంబర్ 15, 16 తేదీలలో నిర్వహించు గ్రూప్-2 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటి లోగా పూర్తి చేయాలని కమిషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓ.ఎం.ఆర్ షిట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నా పత్రాల, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజనల్ కోఆర్డినేటర్లను నియమించాలని అన్నారు. గ్రూప్ 3 పరీక్షకు 3 పేపర్లు, గ్రూప్ 2 పరీక్ష 4 పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో స్ట్రాంగ్ రూమ్ గుర్తించాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర స్ట్రాంగ్ రూమ్ ఉండాలని అన్నారు. కామారెడ్డి జిల్లాలో గ్రూప్ 3 పరీక్షకు 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 8300 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు, ఈ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. స్ట్రాంగ్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, డిఎస్పీ నాగేశ్వర్ రావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో అడ్మిషన్స్ వేగవంతం చేయాలి. జిల్లా కలెక్టర్ ఆశీష్.

ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. (కరుణాకర్ ). 18 అక్టోబర్ .24.



అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లలో నూతన కోర్సుల్లో అడ్మిషన్ లను వేగవంతం చేయాలని కార్మిక, ట్రైనింగ్ ఫ్యాక్టరీ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున జిల్లాల కలెక్టర్లు, ఐ. టి. ఐ. ప్రిన్సిపల్స్ తో కార్మిక, ఎంప్లాయిమెంట్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లలో కొత్తగా ఆరు కోర్సులను ప్రారంభించడం జరిగిందని, అడ్మిషన్ ల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాల వారీగా అడ్మిషన్ల ప్రక్రియను ఆయన సమీక్షించారు. ఇందుకు ఆయా జిల్లాల కలెక్టర్లతో కలిసి విస్తృత ప్రచారం చేసి వెంటనే అడ్మిషన్స్ పూర్తిచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఆరు కోర్సులకు సంబంధించిన సీట్ల వివరాలను ప్రచారం చేయాలని, విద్యార్థులకు అవగాహన కల్పించి అడ్మిషన్లను పూర్తి చేయాలని ఐ.టీ. ఐ. ప్రిన్సిపల్స్ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఐ.టీ. ఐ. కన్వీనర్ జి. ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న భూ సర్వే ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్.

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి**

**బీనల్లగొండ జిల్లా: అక్టోబర్ :18**



నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలపై పైలేట్ ప్రాజెక్ట్ ఎంపిక చేసిన భాగంగా నేతాపురం గ్రామ శివారులో గట్టుమీద తండా, ఎల్లాపురం గ్రామ శివారులో సుంకిశాల తండా లో కొనసాగుతున్న భూ సర్వేను నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు గ్రామాలు గతంలో నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం లో భాగంగా ముంపు గ్రామాలను అన్నారు. ఈ గ్రామాలలో రైతులకు1975లో ఢీ ఫారమ్స్ ఇచ్చారని కూడా అన్నారు. వాటి ద్వారా రైతులు కాస్తూ కబ్జాలో ఉన్న ప్రకారంగా ఎంజాయ్మెంట్ సర్వే చేయాలని సర్వేయర్ లకు సూచించారు. అదేవిధంగా గట్టుమీద తండా గిరిజన రైతులకు 223 ఎకరాలు, సుంకిశాల తండా రైతులకు 190ఎకరాలు డి ఫామ్ పట్టాలు ఇచ్చారనిన్నారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా అన్ని గ్రామ శివారులో పెండింగ్ లో ఉన్న సర్వే నెంబర్లు కూడా త్వరలోనే సర్వే చేయాలన్నారు. ఫారెస్ట్ భూములకు వాటి హద్దులు ప్రకారంగా జాయింట్ అటవీ, రెవెన్యూ సర్వే కూడా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం, ల్యాండ్ రికార్డ్ ఏడి శ్రీనివాస్, డి ఐ రమణయ్య,రమాకాంత్ రెడ్డి, శ్రీను, ఆర్ ఐ సందీప్, కృష్ణయ్య, సర్వేయర్ విజయ్, లక్ష్మణ్, ఖదీర్, స్వప్న,వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ యువ నాయకులు మేరావత్ మునినాయక్, బద్రి నాయక్, రామకృష్ణ నాయక్, శంకర్ నాయక్, సేవా నాయక్, జబ్బార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 27,28 న పెద్దపల్లి జిల్లాలోజరిగే రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను జయప్రదం చేయండి

రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ కర పత్రిక ఆవిష్కరణ
వలిగొండ అక్టోబర్ 18 ప్రజా గొంతుక ప్రతినిధి.



అక్టోబర్ 27,28 న పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనిలో జరిగే రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, శుక్రవారం. ఏఐవైఎఫ్ వర్క్ షాప్ కరపత్రికను విడుదల చేశారు.వలిగొండ మండల కేంద్రంలో అదేవిధంగా దుప్పల్లి గ్రామంలో ఏఐవైఎఫ్ కరపత్రం ఆవిష్కరించి ఈ సందర్భంగా ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ భారతదేశంలో యువజన సామర్థ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రధానంగా దేశంలో నిరుద్యోగ సమస్య అధికమయిందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాలయాపన చేయడం మూలంగానే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవడం లేదని వారు విమర్శించారు. ఉపాధి ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేవని వారు అన్నారు. పాలకులు ఎంతసేపటికీ ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారీ వ్యవస్థలపైనే ఆధారపడటం ద్వారా దేశ ఆర్థిక సమతుల్యత సాధ్యం కాదని వారు అన్నారు. ఈ చర్యల మూలంగా దేశంలో గత 10సంవత్సరాలుగా వందలాది ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడ్డాయని, దేశంలో రోజురోజుకూ నిరుద్యోగ సైన్యం పెరుగుతోందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1400 ఇంటర్ కళాశాలల్లో 9 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 944 డిగ్రీ కళాశాలలో 6 లక్షల మంది విద్యార్థులు, 262 ఇంజనీరింగ్ కళాశాలలో ఒక లక్ష ఇరవై వేల మంది విద్యార్థులు, 200 పీజీ కళాశాలలో 20 వేల మంది విద్యార్థులు ఉన్నారని వీరిలో ప్రధానంగా ఉపకార వేతనాల మీదే ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు అని అన్నారు ఉన్నత విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులకు న్యాయం చేయాలని 7700 కోట్ల కు పైగా బకాయిలు చెల్లించాలి డిమాండ్ చేశారు. వన్ టైం సెటిల్మెంట్ అంటూ ప్రైవేట్ కళాశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తున్నదని విమర్శించారు ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఎండి షాబుద్దీన్ మేడి దేవేందర్, మారోజు నరసింహ చారి, మెట్టు లక్ష్మీనారాయణ, కన్నబోయిన పృథ్వి, ఎల్లంకి చంద్రశేఖర్,వీరస్వామి,ఐలేష్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన సిసిఐ బ్రాంచ్ మేనేజర్

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



వ్యవసాయ మార్కెట్ కమిటి, జమ్మికుంట పరిధిలో గల మార్కెట్ యార్డ్, సీసీఐ కి నోటిఫైడ్ చేసి కేటాయించన జిన్నింగ్ మిల్లులను శుక్రవారం రోజు వరంగల్ సీసీఐ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ ఎస్ దావే మరియు జమ్మికుంట సీసీఐ సెంటర్ ఇంచార్జి చంద్రశేఖర్ ద్వారా సందర్శించనైనది. జిన్నింగ్ మిల్లుల యందు వెబ్రిడ్జి, ఫైర్ ఫైటింగ్ ఈక్విప్ మెంట్, ఇన్సూరెన్స్, అన్నీ సక్రమంగా ఉన్నాయా అని తనిఖీ చేయడం జరిగింది. అలాగే మార్కెటింగ్ శాఖ వారిచే సాఫ్ట్ వెర్ ఇన్స్టాల్లేషన్, మరియు కరీంనగర్ జిల్లా కలెక్టర్ చే (07) జిన్నింగ్ మిల్లులు నోటిఫైడ్ చేశారా అని పర్శిలించనైనది. అదేవిదంగా రైతులు మీరు పండించిన పత్తిని ఇంటి వద్దనే ఎండ బెట్టి, శుభ్రపరిచి తేమ శాతం 8% నుండి 12% వచ్చే విధంగా ఉండాలి అని చెప్పనైనది.

పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి అమ్ముకోగలరని తెలిపినారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తి తీసుక వచ్చే రైతులు తమ వెంట

1. ఆధార్ కార్డు జిరాక్స్
2. పట్టా దార్ పాస్ బుక్ జిరాక్స్
3. ఆధార్ తో అనుసంధానం చేసిన బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్
4. ఆధార్ తో అనుసంధానం ఉన్న మీ యొక్క సెల్ కి వచ్చే ఓటీపీ ఫోన్ మీ వెంట తప్పకుండ తీసుకొని రాగలరు.

ఉన్నత శ్రేణి కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటి,జమ్మికుంట. వారు మాట్లాడుతూ అతి త్వరలో సీసీఐ సెంటర్ కొనుగోలు కేంద్రాలని ప్రారంభం చేస్తామని తెలిపినారు..

# బాధిత కుటుంబాలను

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట,అక్టోబర్ 18



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని జి ఎస్ కె న్యూస్ జర్నలిస్టు గన్ను సంతోష్ కుమార్ మాతృమూర్తి గన్ను ధనలక్ష్మి మరణించగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గన్ను సంతోష్ కుమార్ ను వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మరియు శాయంపేట బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ వలపదాసు చంద్రమౌళి ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకోగా వారి ఇంటికి వెళ్లి చంద్రమౌళి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగా సమ్మయ్య తల్లి సాంబలక్ష్మి ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా వీరితో పాటు శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్,ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం,మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్,మాజీ సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్,టిఆర్ఎస్వి జిల్లా నాయకులు కొమ్మల శివ,బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు దైనంపల్లి సుమన్, కరణ్ బాబు, కూతాటి రమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, పత్తిపాక గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి తుడుం రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# శివంపేట తహసీల్దార్ ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 18:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రనికి విచ్చేసిన కామలాద్రిని మర్యాదపూర్వకగా కలసి శాలువాతో సత్కరించిన జిల్లా జడ్పీ సభ్యులు ఎండీ. మన్సూర్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చేర్మెన్ దొంతి చంద్ర గౌడ్, నర్సాపూర్ ఆత్మ కమిటీ చేర్మెన్ గొర్రె వెంకట్ రెడ్డి, మరియు మండల ఉప్ప తహసీల్దార్ షఫీమోద్దిన్ వున్నారు. మండలంలని రైతుల భూ సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని తహసిల్దార్ ని కోరారు. ఈ విషయం స్థాన్కాలంగా స్పందించిన తహసీల్దార్ కమలాద్రి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాహయం అందజేసిన గండ్ర

## వెంకటరమణారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 18



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో ఇటీవల దామెర మల్లయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బాధితుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి 2,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా వీరితో పాటు మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లు గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో ట్రాఫిక్ లిఫ్టింగ్ వాహనాలు.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :నల్లగొండ జిల్లా: అక్టోబర్: 18

అమ్మో "నో పార్కింగ్" అంటేనే దడుసుకుంటున్న వాహనదారులు...జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు నల్లగొండ ట్రాఫిక్ సిఐ డి రాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన సదస్సు...భయం వద్దు... ట్రాఫిక్ నిబంధనలు పాటించండి...నో పార్కింగ్ లో పెట్టిన వాహనాలను లిఫ్టింగ్ వాహనం ద్వారా పోలీస్ స్టేషన్కు తరలింపు...నో పార్కింగ్ లో పార్కు చేసిన వాహనదారులకు కౌన్సిలింగ్ చేసిన ట్రాఫిక్ సీఐ డి రాజు...

# త్రాగునీటి నాణ్యత పరీక్షలు పక్కాగా

## నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






మిషన్ భగీరథ ఆకస్మికంగా తనిఖీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ప్రజలకు సరఫరా చేసే త్రాగునీటి నాణ్యత పరీక్షలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ డివిజన్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ సబ్ డివిజన్ కార్యాలయాలను సైతం కలెక్టర్ తనిఖీ చేశారు. మిషన్ భగీరథ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.త్రాగునీటి నాణ్యతను పరీక్షించే జిల్లా లాబరేటరీ పరిశీలించిన కలెక్టర్ నీటి నాణ్యత పరీక్షల రికార్డులను చెక్ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నాణ్యత పరీక్షలు పక్కాగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు సరఫరా చేసే త్రాగునీటి అంశంలో ఎటువంటి అలసత్వం వహించకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా గంగాధర శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన వరి ధాన్యం తెచ్చి మద్దతు ధరను పొందాలి



ఐకేపీ కేంద్రాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

రైతులు నాణ్యమైన ధాన్యం ను తెచ్చి మద్దతు ధరను పొందాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.జిల్లా కేంద్రంలోని రాయినిగూడెం నందు వార్డు 11వ కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు ఐకేపీ మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ బి, శ్రీనివాస్ ఎమ్మార్వో శ్యాం సుందర్ రెడ్డి లతో కలిసి ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి కొని తేమ, తాలు లేకుండా కేంద్రానికి తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని తెలిపారు. రైతులు ఐకెపి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ శ్వేత,సీవో సువర్ణ, అసిస్టెంట్ పిడీ రేణుక, రాయిని గూడెం ఒకటో ఐకెపి కేంద్రం నిర్వాహకులు, వినోద, ఎం,లక్ష్మి, కె, సునీత, ఆర్పీ, ఎన్, శిరీష, రెండో ఐకెపి కేంద్రం నిర్వాహకులు డి, గౌతమి, మంగ, ఆర్పీ ఎస్, కె, ఫనీమా, ధనమ్మ, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# తెలుగు పండిట్ స్వర్ణలతకు వీడ్కోలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని బంగారుగడ్డ ఎం పి యు పి ఎస్ లో తెలుగు పండితులు గా పనిచేస్తున్న దొంత స్వర్ణలత స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది జడ్.పి.హెచ్.ఎస్ పహిల్వాన్ పూర్ కు వెళ్లిన సందర్భంలో శుక్రవారం జరిగిన వీడ్కోలు సన్మానం. స్వర్ణలతను శాలువతో సత్కరించిన చౌటుప్పల్ విద్యాధికారి గురువా రావు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజి మారయ్య ,ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వాలని కలెక్టర్ కు వినతి పత్రం



డిజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో... ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

అక్రిడేషన్తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్లు లేదా ఇంటీ స్థలం ఇవ్వలని పెద్దపల్లి జిల్లా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజేఎఫ్) కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్,పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్ మాట్లాడుతూ ఎటువంటి జీతభత్యాలు లేకుండా ఏక్కడ సమస్య ఉంటే అక్కడ మేమున్నామంటూ పరుగులు తీసె విలేకరులకు ప్రభుత్వం తగు గౌరవాన్ని అందించాలని ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలను అందించాలని వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా డీజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేంత వరకు ఈ కార్యక్రమాలను చేపడుతుందని కచ్చితంగా ఇళ్ల పట్టాలను సాధించే వరకు పోరాడుతామని డిజెఫ్ తరపున ప్రతి ఒక్క జర్నలిస్ట్ వర్కింగ్ జర్నలిస్టుకి అన్ని రకాల ప్రతిఫలాలను పొందే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మహంకాళి సంపత్, సెక్రటరీ జాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడిపల్లి శ్రీనివాస్, సమన్వయ కమిటీ చైర్మన్ తాండ్ర శ్రీనివాస్, వైస్ చైర్మన్ చాట్ల ఆశాద్రి, ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు...

## అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

మండలంలో పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి పొగడ్బందీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ఎలిగేడు మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులు వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.మీసేవా కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీల్లో తహసిల్దార్ బషీరుద్దిన్, నాయబ్ తహసిల్దార్ కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల నివాసి మేకల ఓదెలు నేత్రదానం... సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



ఓదెల గ్రామ నివాసి మేకల ఓదెలు మరణించగా డాక్టర్ భీష్మాచారి నేత్రదానం గురించి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు వారు ఒప్పుకోవడంతో ఎల్విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించి భార్య మేకల నరసమ్మ ,కుమారుడు కోడలు బిక్షపతి,వనజ , మనుమరాల్లు మనస్వి,భవిష్య కూతురు రాజేశ్వరి అల్లుడు గట్టయ్య, మనుమడు,రాజశేఖర్ లకు ఓదెల సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం మేరుగు సారంగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కోంద్ర వేణు,సంతోష్,క్యాతం వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.అలాగే సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, సలహాదారులు నూక రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు, చంద్రమౌళి ,పృథ్వీరాజ్ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# ఏ.టి.సి కోర్సుల పై విస్తృత ప్రచారం కల్పించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, రామగుండం ఐటిఐ లలో ఏటిసి కేంద్రాల ఏర్పాటు ఒక్కో ఏటిసి కేంద్రంలో 6 కోర్సులలో 172 సీట్లు ఏటీసీ కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 గడువు**

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**




జిల్లాలో ఐటిఐ కేంద్రాల లో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాల పై పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా హైదరాబాదులో ఒకేసారి 65 ఏటిసి కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. మొదటి దశలో 25 ఏటీసీ కేంద్రాలలో ప్రభుత్వం అడ్మిషన్స్ ప్రారంభిస్తుందని, దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు వచ్చాయని అన్నారు.మన జిల్లాలో ఉన్న ఐటిఐ రామగుండం, ఐటిఐ పెద్దపల్లిలో 2 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు కావడం జరిగిందని అన్నారు. మన జిల్లాలో ఉన్న 2 ఏ.టి.సి కేంద్రాలు మొదటి దశలో ఎంపిక కావడం జరిగిందని , ఒక్కో చోట 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.జిల్లాలోని ఏ.టి.సి లలో అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30, 2024 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో తప్పనిసరిగా ఉద్యోగం లభిస్తుందని అన్నారు.మన జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ %డ% డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీసీ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులలో 40 సీట్లు ఉన్నాయని, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చుయల్ వెరిఫైర్(మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో 24 సీట్లు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టిస్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. ఐటీఐ పెద్దపల్లి లోని ఏటిసి కేంద్రంలో 172 సీట్లకు 110 పైగా సీట్లు ఇప్పటి వరకు భర్తీ జరిగాయని, రామగుండం ఏటీసీ కేంద్రంలో 35 సీట్లు మాత్రమే నిండాయని, జిల్లాలో ఉన్న యువత యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు.అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం %ఱ్‌.వశ్రీఱఅస్త్రఱ.ఢ్రశీజ.ఱఅ% ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, టిసి, ఆధార్ కార్డ్) పెద్దపల్లి ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని కోరారు.అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు ఎక్కడైనా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రంలో ప్రవేశాలకు కనీస వయసు 14 సంవత్సరాలు మాత్రమేనని అన్నారు.ఏ.టి.సి కేంద్రం భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, కోర్సులకు సంబంధించి అవసరమైన పరికరాల సైతం జిల్లాకు చేరుకున్నాయని అన్నారు. సెలవు దినాలలో కూడా అడ్మిషన్స్ స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి, పెద్దపల్లి, రామగుండం ఐటిఐ ప్రిన్సిపాల్స్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నిర్మూలించాలి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి
వరంగల్ జిల్లా నెక్కొండ ఎస్ ఐ మహేందర్ రెడ్డి




మండల కేంద్రంలో ని పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ మహేందర్ చేతులమీదుగా వాక్ ఫర్ ఫ్రీడమ్ మరియు ధరణి స్వచ్ఛంద సేవ సంస్థ, హన్మకొండ వారి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిర్మూలన పైన అవగాహన నిమ్మిత్తం పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ఈదునూరి రమేష్ మాట్లాడుతూ ఇప్పుడునున్న సమాజంలో అనేక ప్రాంతాలలో మానవ అక్రమ రవాణా ఘటణలు ఎక్కువయ్యాయని సమాజంలో ఏర్పడకుండా నేరగాళ్లు రోజు రోజుకి పెరిగిపోతున్నరని ఇలాంటి పరిస్థితులు మళ్ళీ పునరావృత్తం కాకుండా ఉండటానికి మరియు విద్యార్థులల్లో ప్రజలల్లో సరైన అవగాహన నిమ్మితం నేడు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఎస్సై మహేందర్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశామని తెలిపారు రేపు నెక్కొండ మండల కేంద్రంలో అక్టోబర్ 19వ తేదీ 2024న మానవ ఆక్రమ రవాణా పై 200 మంది యువత, విద్యార్థిని విద్యార్థులతో అవగాహన ర్యాలీ మరియు మనవ హారం నిర్వహించాలని వాక్ ఫర్ ఫ్రీడమ్ మరియు శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నామ నీ పోలీసు విద్యా వైద్య మరియు ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల సౌజన్యముతో అక్టోబర్ 19 ఉదయం 10 గంటలకు విద్యార్థి విద్యార్థులతో ర్యాలీని నెక్కొండ పుర విధుల్లో నిర్వహించి అనంతరం 200 మందితో అంబేద్కర్ సెంటర్ కూడలిలో మానవహారం నిర్వహించాలని ముందస్తు సమాచారం పోలీస్ శాఖ వారికి ఈ సందర్భంగా తెలియజేశామని అని అన్నారుఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ మోహన్, యాకమ్మ, సాయిరెడ్డిపల్లి మాజీ ఎం పి టి సి బండారుపల్లి శ్రీనివాస్, వెంకన్న, పోలీస్ శాఖ నుండి గౌతమ్, శ్రీలత, తిరుపతి, చైతన్య కుమార్, విజేందర్, నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# సజావుగా గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి...

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







జిల్లాలలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి( అడ్మిన్) రాజు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్ల, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటి లోగా పూర్తి చేయాలని కమిషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు.పరీక్ష కేంద్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓ.ఎంఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నా పత్రాల, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజనల్ కోఆర్డినేటర్లను నియమించామని అన్నారు. గ్రూప్ 3 పరీక్షకు 3 పేపర్, గ్రూప్ 2 పరీక్ష 4 పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో సంబంధిత జిల్లాలో రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో స్ట్రాంగ్ రూమ్ గుర్తించాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర స్ట్రాంగ్ రూమ్ ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను గుర్తించడం జరిగిందని,జిల్లా నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ (లోకల్ భాడిస్) అరుణా శ్రీ , పోలీసు నోడల్ అధికారిగా డి.సి.పి( అడ్మిన్) రాజు నియమించామని తెలిపారు.అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాశ్, ఏసిపి ప్రతాప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం...

రక్తదానానికి యువకులు ముందుకు రావాలి...
కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందూప్రియ చంద్రశేఖర్ రెడ్డి..
ప్రజాగొంతుక . కామారెడ్డి.ప్రతినిధి కరుణాకర్ అక్టోబర్. 18



తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో ఈ ఆదివారం జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 01వరకు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రక్తదాతలు వచ్చి రక్తదానం చేయాలని,రక్తం సకాలంలో దొరకకపోవడంతో చిన్నారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారికి కావలసిన రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉందని,15 రోజులకు ఒక యూనిట్ రక్తము తలసేమియా చిన్నారులకు జీవితాంతం అవసరం ఉంటుందని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ లు రావడం జరుగుతుందని, యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు.రక్తదానం చేయాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.ఈ సమావేశంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కౌన్సిలర్ పాత శివ కృష్ణమూర్తి,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణలు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ నాయకులపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

మైలారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కే కుమారస్వామి
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట అక్టోబర్ 18



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని మైలారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాస్కే కుమార్ హెచ్చరించారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ జాబితా నుంచి 24 మందిని కాంగ్రెస్ నాయకులు తొలగించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు తీవ్రంగా ఖండించారు. అధికారులు వెలువరించిన 60 మంది లబ్దిదారుల జాబితాలో బీఆర్ఎస్ పార్టీకి చెందినవారు ఉన్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పార్టీలకతీతంగా లబ్దిదారుల ఎంపిక ఉందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేయాల్సిన రుణాలు మైలారం గ్రామ బీఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం మూలంగానే ఆలస్యమయ్యాయని తెలిపారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మండలానికి 10 దళిత బంధు యూనిట్లు ప్రభుత్వం కేటాయించిన మైలారం గ్రామానికి ఒక్క యూనిట్ కూడా దళితులకు ఇప్పించని అసమర్థులు బిఆర్ఎస్ నాయకులన్నారు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవతో 60 మంది దళితులకు మొదటి విడతలో రుణాలు వస్తున్నాయని మిగిలిన వారికి కూడా రుణాలు ప్రభుత్వం నుండి మంజూరు ఇప్పిస్తామని లబ్దిదారులు ఎవరు ఆందోళన చెందవద్దన్నారు తమ ఉనికి కోసం గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు.చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు.మామిడిపల్లి సాంబయ్య అరికెళ్ల సుధాకర్, మస్కే ఐలయ్య,గూడెపు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**






జిల్లాలో ఉన్న పిల్లల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమగ్ర పిల్లల సంరక్షణ పథకం అమలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఉన్న అనాధ పిల్లలను పూర్తి స్థాయిలో గుర్తించాలని అన్నారు. దివ్యాంగులు, మానసిక వైకల్యం కలిగిన పిల్లలను గుర్తించి వారికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న సిసిఐ హెూమ్ లలో అనాధ పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాను 3 విభాగాలుగలు విభజించాలని, పిల్లలకు ఎక్కడ ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించే విధంగా సన్నద్ధం కావాలని కలెక్టర్ తెలిపారు.6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువు మానేసిన పిల్లలను గుర్తించి మరోసారి వారికి చదువును దగ్గర చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పదవ తరగతి పాసైన పిల్లలకు అడ్వాన్సుడ్ ట్రైనింగ్ కేంద్రాలలో వివిధ కోర్సులలో శిక్షణ అందించి వెంటనే ఉపాధి కల్పించే అవకాశం కూడా ఉందని, దీని పట్ల ఆసక్తి కనబరిచిన వారి వివరాలు సేకరించి సమర్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, డిసిపిఓ కమలాకర్, జిల్లా కోఆర్డినేటర్ అరుణ, ఎఫ్.ఆర్.ఓ స్వర్ణలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి...

అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి ఆర్జి 2, ఆర్జి 3, ఎన్టిపిసి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, సింగరేణి ఆర్జి 1, ఆర్జి 2, ఆర్జి 3 పరిధిలోని పెండింగ్ భూ సేకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆర్జీ 3 పరిధిలో ఉన్న రామగిరి మండలం, బుధవారం పేట గ్రామంలో సేకరించాల్సిన 88 ఎకరాల 20 గుంటల భూమికి సంబంధించి రైతులకు పరిహారం విషయంలో ఏదైనా సమస్య, ఇబ్బంది ఉన్నా, సర్వే సమయంలో ఏదైనా రైతు వివరాలు, భూమిలో చెట్లు స్ట్రక్చర్ వివరాలు రానిపక్షంలో సంబంధిత దరఖాస్తులు సమర్పించడానికి అవకాశం ఉందని అన్నారు. పెద్దంపేట గ్రామంలో పెండింగ్ ఉన్న 1 ఎకరం 12 గుంటల భూమి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో కలెక్టరేట్ జీ విభాగం సూపరింటెండెంట్ సునీత, సింగరేణి ఆర్జి 3 జనరల్ మేనేజర్ నారాయణ, ఆర్జి 2 జనరల్ మేనేజర్ సునీత, రామగిరి తహసిల్దార్ రామ్ చరణ్, రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా గ్రంధాలయం చైర్మన్ గా అంతటి అన్నయ్య గౌడ్



# ములుగు జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ గా బానోతు రవి చందర్ నియామకం

**ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా**
**స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.**



ములుగు అక్టోబర్ 18 : ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన బానోతు రవిచందర్ ను ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గార్లకి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దనసరి సూర్య కి, ములుగు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను తనకు అప్పగించినందుకు అహర్నిశలు కష్టపడుతూ నిర్వర్తిస్తానని తెలిపారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటన వివరాలు

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 18. ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లాలో శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటన వివరాలు ఈ క్రింద చూపబడిన విధంగా ఉన్నాయి ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు పాల్గొనగలరని భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11:30 గంటలకు భువనగిరిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం 12:30 గంటలకు అనాజిపురం జి.ఎన్..పి. గార్డెన్ లో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను పంపిణీచేస్తారు మధ్యాహ్నం 3:00 నుండి నాగిరెడ్డిపల్లి బొల్లెపల్లి సూరేపల్లి. రెడ్డి నాయక్ తండా. పిపి తండా ఏటీపీ తండా గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారు.

# ఇందిరమ్మ ఇళ్ల గ్రామ కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి :
శాయంపేట అక్టోబర్ 18

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో సొంతింటి కలను సాకారం చేసేందుకు గాను ప్రభుత్వ నిర్ణయం మేరకు కమిటీ అధ్యక్షులు వైద్యుల వెంకట రాజిరెడ్డి నాయకులు పల్లెబోయిన భాస్కర్ తుడుం క్రాంతి నాలికె వెంకటేశ్వర్లు నకిరెబోయిన రాము ,గడ్డి రవి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ళ కమిటీని పదిమంది సభ్యులతో కమిటీని వేయడం జరిగిందని సభ్యులుగా వైద్యుల వెంకటరాజిరెడ్డి పోరెడ్డి రాజిరెడ్డి, చిట్టిరెడ్డి జంగారెడ్డి, వలి హైదర్, గజ్జి ఐలయ్య, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, పెరుమండ్ల భద్రయ్య,గుర్రం భాగ్యలక్ష్మి, గిరబోయిన రాజన్న సభ్యులతో తీర్మానం చేయడం జరిగిందని రాజిరెడ్డి తెలిపారు.

# శ్రీ సంతోషి మాత దేవాలయంలో శుక్రవారపు పూజలు



**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**

విఘ్నేశ్వరుని మానస పుత్రిక శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ అమ్మవారికి తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకములు నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరింపజేసి అమ్మ సన్నిధిలో గల శ్రీ చక్రమునకు ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించారు. మహిళలచే ఉద్యాపనవ్రతం ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. 18 రకాల హారతులతో అమ్మవారిని కీర్తి స్తు పాటలు పాడారు. సాయంత్రం వేళ అమ్మవారికి పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్త, బ్రాహ్మ0డ్ల పల్లి మురళీధర్, కమిటీ సభ్యులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, పబ్బా ప్రకాశరావు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, బ్రాహ్మ0డ్లపల్లి దేవి దత్తు,నామిరెడ్డి పాపిరెడ్డి,సోమా శ్రీశైలం, దేవరశెట్టిసోమయ్య, యామ వెంకటేశ్వర్లు, బ్రాహ్మ0డ్లపల్లి నాగమణి, కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ, పాటి వనజ, గుండా సువర్ణ, కొల్లూరు రత్నమాల, కంచర్ల లీల, నూకా రవి శంకర్, బ్రాహ్మ0డ్లపల్లి శివప్రసాద్ దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, దరూరి కృష్ణమాచార్యులు దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపైబదిలీఅయినన్యాయమూర్తికిఆత్మీయవీడుకోలు,పలికినన్యాయవాదులు...






ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లా,అలంపూర్,జూనియర్,సివిల్,జడ్జికమలాపురంకవితసీనియర్,సివిల్ జడ్జిగా పదోన్నతిపై వనపర్తికిబదిలీఅయ్యారు. ఈసందర్భగాఆమెకి అలంపూర్,కోర్టున్యాయవాదులసంఘంఅధ్యక్షులు మల్లిపెద్ది.సురేష్ కుమార్ అధ్యర్యంలో శుక్రవారంఘనంగావీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు.బదిలీపైవెళుతున్నన్యాయమూర్తికిశాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.న్యాయవాదులుగద్వాలనుండివచ్చినన్యాయమూర్తి ఉదయ్ నాయక్ నుకూడాఘనంగాసన్మానించారు. సమావేశంలోఅలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుమల్లిపెద్ది.సురేష్,కుమార్,మాట్లాడుతూ,పదోన్నతిలోబదిలీపై వెళుతున్న న్యాయ మూర్తిమూడు(3)సంవత్సరాలు అలంపూర్లో విధులునిర్వహించిఎన్నోకేసులుపరిష్కరించారని ఈసందర్భంగాఆమె సేవలను కొనియాడారు.న్యాయమూర్తికమలాపురం కవిత మాట్లాడుతూ అలంపూర్లో విధులు నిర్వహిస్తున్నప్పుడే పదోన్నతి రావడం తన సర్వీసులో అలంపూర్, ను మరిచిపోలేననిఆమె అన్నారు.అలంపూర్ ఇంచార్జ్ న్యాయమూర్తి ఉదయ్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగులకుపదోన్నతులు,బదిలీలుసర్వసాధారణమనీఆయనఅన్నారు.అనంతరంబారుఅసోసియేషన్,అధ్యక్షుడు మలిపెద్దిసురేష్,కుమార్,ఇద్దరున్యాయమూర్తులకుఅసోసియేషన్,తరపున భగవద్గీత పుస్తకాన్ని బహుకరించారు.ఈ,కార్యక్రమంలోన్యాయవాదులు నారాయణ రెడ్డి, యూదుర్భాష, తిమ్మారెడ్డి, నాగరాజు యాదవ్, శ్రీనివాసులు, ఆంజనేయులు, గజేంద్ర గౌడ్, మాజీ ఏజీపీ నర్సింలు, ఏజీపీ మధు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ మార్కెట్ చైర్మన్ ను సన్మానించిన జిల్లా సందీప్

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా కేంద్రంలో జనగామ మార్కెట్ చైర్మన్ గా నియమితమైన శివరాజ్ యాదవ్ ను బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్, నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువ నాయకుడు శివరాజ్ యాదవ్ కు మార్కెట్ చైర్మన్గా నియమించిన కొమ్మూరి ప్రతాపరెడ్డికి ,సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జంగిడి సిద్దులు, గుర్రపు బాలరాజు ,బచ్చన్నపేట మాజీ ఉప సర్పంచ్ కొండా హరికృష్ణ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు

# మా గ్రామాలకు బీటీ రోడ్ మంజూరు చేయండి

## కొమ్మూరి ని కలిసి వినతి పత్రం అందజేసిన పలు గ్రామాల ప్రజలు

**ప్రజా గొంతుక**

**బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ని హైదరాబాద్ లోని తన నివాసంలో బచ్చన్నపేట మండల ఎద్దు గూడెం , బోనకొల్లూర్ గ్రామల ప్రజలు కలిసి బి టీ రోడ్ సాంక్షన్ చేయాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మట్టి రోడ్డు వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వారు బి టీ రోడ్ మంజూరు చేయించాలని వారు కోరారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బి టీ రోడ్ సాంక్షన్ చెపిస్త అని హామీ ఇవ్వడం తో గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకట చారి , బోదాసు స్వామి, బద్దిపడిగా బాల్రెడ్డి చేర్యాల పెద్ద నరసింహులు, ఎద్దు హరీష్, ఎద్దు యాదగిరి వెంకటేష్ పుల్లయ్య విగ్నేశ్వర్ సాయిబాబు, మహేందర్, రవీందర్ మహేష్ , దయ్యాల కొండయ్య, సొప్పరి రాజు ,చిక్కుడు మల్లేశం, చిక్కుడు కృష్ణ, స్వామి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# దశబ్దాల నాటి ప్రజల కల నెరవేర్చిన ఘనత కొమ్మూరికే దక్కుతుంది ..

**ప్రజా గొంతుక**

**బచ్చన్నపేట మండలం**



హైదరాబాద్ బంజారా హిల్స్ లో డీసీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నీ బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు, నాయకులు కలిసి శాలువలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా కట్కూర్ ,బండ నాగారం ప్రజలు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న మట్టి రోడ్డుపై ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో బండ నాగారం, కట్కూర్ బిటి రోడ్ మంజూరు చేయించుకోవడం జరిగిందని ఇది కాంగ్రెస్ పార్టీ ఘనత అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయని, రానున్న రోజుల్లో మరింత తెలంగాణ అభివృద్ధి చెందబోతుందని అన్నారు. ఈ సందర్భంగా చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న , , రిటైర్డ్ టీచర్ కోల్ల నర్సిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల సురేందర్ రెడ్డి , ఇజ్జగిరి రాములు , గ్రామ కమిటీ కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీధర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు చల్ల రమేష్ రెడ్డి, జంగిలి స్వామి , ఇజ్జాగిరి నరేష్ ,ఆరేళ్ల బాస్కర్ ,ఇజ్జగిరీ పరుశరాములు,ఎల్ల చంద్రారెడ్డి, బత్తిని సాయిబాబా , మానేపల్లీ బాపురాజు,మానేపల్లి మల్లయ,గండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కలిసిన ఎంపీ రవిచంద్ర



ప్రజా గొంతుక డెస్క్ ఎంపీ రవిచంద్ర ఢిల్లీలో శుక్రవారం ఉదయం ప్రధాన్ నివాసానికి వెళ్లి సమావేశమయ్యారుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) ఏర్పాటునకు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరారుఅదేవిధంగా జిల్లాకొక నవోదయ పాఠశాలను నెలకొల్పడంలో భాగంగా తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన 23జిల్లాలలో స్కూల్స్ ప్రారంభించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేయగా, కేంద్ర మంత్రి ప్రధాన్ సానుకూలంగా స్పందించారు